## సంజయ్ జన్మదినం
## సందర్భంగా అన్నదాన కార్యక్రమం





**జనగామ, మార్చి 20 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ పట్టణానికి చెందిన జంగ సంజయ్ పుట్టినరోజు సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పసరవ ఎడ్లలోని అతిథి స్వగృహం చిన్న పిల్లల ఆశ్రమం వద్ద చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ మరియు ముఖ్య సలహా దారులు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న సంజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సంజయ్ కి అమ్మ ఫౌండేషన్ తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన టీమ్ సభ్యులకు పేరుపేరున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు సల్ల మహేష్,మద్దెల కార్తీక్,మహమ్మద్ అఫ్రోజ్,పల్లె హరీష్,జూకంటి బాబు,దండు నవీన్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల ముందస్తు అరెస్టు




**నార్కట్ పల్లి, మార్చి 20 ( క్విక్ టుడే న్యూస్ ):**

పాత బకాయిల జీతాలు వెంటనే విడుదల చేయాలని, కనీసం 18 వేల రూపాయలు చెల్లించాలని ఆశ వర్కర్లు నల్గొండ మంత్రి క్యాంపు ఆఫీస్ ముట్టడికి వెళ్తుంటే శుక్రవారం తెల్లవారుజామున నార్కట్పల్లి పోలీసులు ముందస్తుగా ఆశ వర్కర్లను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆశ వర్కర్లకు రూపాయలు 18000 /- ఫిక్స్డ్ వేతనం వెంటనే అమలు చేయాలని, అలాగే ఆశ వర్కర్లకు భద్రత కల్పించి పర్మిట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆశ వర్కర్లను అన్ని సమస్యల పరిష్కారానికి ఎన్ హెచ్ ఎం కింద నిధులు కేటాయించాలని, ఆశ వర్కర్ల పై తిరుగుతున్న పనివారం తగ్గించి, వాళ్లకు అప్పజెప్పాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు ప్రయోజనాలను ఆశ వర్కర్లకు కూడా వర్తింపచేయాలని, గర్భిణీలు, శిశు సంరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న ఆశ వర్కర్లకు ప్రత్యేక గౌరవ వేతనం అందజేయాలని, ప్రమాద బీమా, ఆరోగ్య భీమా, పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోచింతపల్లి బయన్న, ఎస్సై. పందిరి విష్ణు, శివ విజయలక్ష్మి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ మిలినియం
## ఆధ్వర్యంలో గొడుగు దుప్పట్లు పంపిణీ




**జనగామ, మార్చి 20 (క్విక్ టుడే న్యూస్):**

లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలినియం ఆద్వర్యంలో గొడుగు మరియు దుప్పట్లు పంపిణీ స్థానిక జనగామ చౌరస్తాలో ని వేంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకుడు బొద్దుల రవీందర్ ఆధ్వర్యంలో ఎయిర్ గ్రేస్ అభ్యర్థికికి సిరాజ్ కు గొడుగు మరియు దుప్పటి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి జోన్ చైర్మన్ లయన్ బైరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లయన్స్ సేవా ప్రయత్నాలకు మార్గనిర్దేశం చేసే ఎనిమిది ప్రపంచ లక్ష్యాలను నిర్వహిస్తుంది: దృష్టి, ఆకలి, పర్యావరణం, బాల్య క్యాన్సర్, మధుమేహం, యువత, మానవతా ప్రయత్నాలు మరియు విపత్తు ఉపశమనం. ఈ స్తంభాలు లయన్స్ మన సమాజాలు మరియు ప్రపంచం ఎదుర్కొంటున్న క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయి. అన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీరాం శ్రీనివాస్,పూర్వ అధ్యక్షుడు గాదె నర్సింహాలు తదితరులు పాల్గొన్నారు

# మాత శిశు ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం

### కుందుర్ల ఉదయ్ కిరణ్ జన్మదినం సందర్భంగా అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యంలో నిర్వహణ

**జనగామ, మార్చి 20 (క్విక్ టుడే న్యూస్):**

శుక్రవారం రోజు కుందుర్ల ఉదయ్ కిరణ్ పుట్టినరోజు సందర్భంగా జనగామ మాతా శిశు ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి అన్న ప్రసాద వితరణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 11వ వార్డు కౌన్సిలర్ ఎనగందుల అనుష కృష్ణ పాల్గొని అన్నప్రసాద వితరణ చేశారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు అన్న ప్రసాద వితరణ చేసినా కిరణ్ కి మరియు కుటుంబ సభ్యుల కు స్నేహితులకి అమ్మ పౌండేషన్ టీం తరుపున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఎంతోమంది ఆకలి తీర్చినందుకు





ప్రత్యేక ధన్యవాదాలు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా సాటి మానవునికి మతిస్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద కుటుంబాలకు అక్కున చేర్చుకోవాలని ప్రజల యువతకు పిలుపు నిచ్చారుఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి బింగి నరసింహులు, మద్దెల కార్తీక్ కుమ్మరి కుంట్ల హరికృష్ణ తేజ ఎండి జాంగిర్ అరుణ్ ఎండి అఫ్రోజ్, వంశీ పవన్ ప్రదీప్ సతీష్ బబ్లు కొయ్యడ విశ్వ , తదితరులు పాల్గొన్నారు

# కవి వ్యాఖ్యాత రంగరాజు ప్రసాద్‌కు ఉగాది పురస్కారం

**జనగామ, మార్చి 20 (క్విక్ టుడే న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ వారు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సామాజిక కవి సమ్మేళనంలో ప్రముఖ కవి వ్యాఖ్యాత ఉపాధ్యాయుడు ఆర్ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రంగరాజు ప్రసాద్ పరాభవం వైభవం అనే శీర్షికతో చేసిన కవిత గానానికి ముఖ్యఅతిథి ప్రజా వాగ్గేయకారుడు సాంబరాజు యాదగిరి , ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శ్రీనివాస్, భాస్కర్, బూడిద గోపి








,మోకు కనకయ్య చేతుల మీదుగా ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. నెల్లుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం లోనూ ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు .రంగరాజు ప్రసాద్ జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు నందు గల సెయింట్ మేరీస్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులను నిర్వహిస్తున్నారు. ఇటీవల వెన్నెల సాహితి సంస్థ వారు సిద్దిపేటలో నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనంలోను ప్రతిష్టాత్మకమైన శ్రీ వేముగంటి నరసింహాచార్యుల ఉగాది పురస్కారం కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా రంగరాజు ప్రసాద్ ను పలువురు ఉపాధ్యాయులు మిత్రులు అభినందించారు. అంత్య ప్రాసలతోచక్కటి ఉపమానంలతో వ్యాఖ్యానం చేయడంలో వీరు దిట్ట. అందుకే జనగామ కవులు రంగరాజు ప్రసాద్ ను ప్రాసల ప్రసాద్ అని పిలుస్తారు.

## ఉగాది సందర్భంగా ఆలయాలలో
# పరభవ నామసం।। పంచాంగ శ్రవణం

**నార్కట్పల్లి, మార్చి 20(క్విక్ టుడే న్యూస్ ):**

19-3-2025 గురువారం నాడు ఉగాది సందర్భంగా పట్టాభి రామాలయం స్వర్ణగిరిలో మాంద్ర తిరుమల గిరి ఉత్తటూర్ సూర్య నగర్ మాధయాడవల్లి గ్రామాలలో ఆలయాలలో బ్రహ్మ శ్రీ ఉత్తర పల్లి నరసింహచార్యుల మణికంఠ చార్యుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం ఘనంగా నిర్వహించారు ఉగాది నూతనపరాభవ నామసం।।లో వర్షలుమరియు గ్రామాల అభివృది ఆయా రాశులపేరు మీద





ప్రంపచ స్థితిగతులు గూర్చి రాజకీయ నాయకులు సినీ ప్రముఖులు కళాకారుల విద్యార్థులు గూర్చి పంతులుగారు చెప్పారు ఈ కార్య క్రమంలో గ్రామాల సర్పంచులు దొండ రమేష్ కాళ్ళ రామక్రిష్ణ యాదవరెడ్డి బోడసత్యనారయణ మరియు చిరబోయిన నగేష్ జేరిపోతుల రమేష్ యాట క్రిష్ణయ్యలింగాల రాజుసాయి కుమార్ సోమయ్య తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడండి

### - టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్
### మహిళల తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరింపజేసిన మనోహర్

**ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో , మార్చి 20, (క్విక్ టుడే న్యూస్) :**

వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని టీడీపీ మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ అధికాలను కోరారు. ముదిగుబ్బ గ్రామంలోని వివిధ కాలనీలకు చెందిన మహిళలు వారి ప్రాంతాలకు సంబంధించిన సమస్యలతో మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ ని శుక్రవారం కలిసారు . మహిళలతో కలసి ఆయన ఎంపీడీవో శకుంతల , ఈఓఆర్ డి మంజులా దేవి , ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీర్ ప్రసాద్ , పంచాయతీ సెక్రెటరీ నారాయణస్వామిలను కలిసారు. త్రాగునీటి సమస్య, ఉప్పునీటి బోర్ల సమస్య, విద్యుత్తు మరియు ఇతర సమస్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు వెంటనే స్పందించి చేదబావి వీధిలోని మోటారుకు మరమ్మత్తులు నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ దగ్గరున్న మోటారు మరమ్మత్తులు చేయడానికి మెకానిక్ ను పిలిపించారు. ఈ సందర్భంగా తుమ్మల మనోహర్ అధికారులతో మాట్లాడుతూ రాబోవు వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా సరియైన ప్రణాళికతో ముందుకు పోవాలని అధికారులను కోరారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకుపోయి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మహిళలకు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు రాధమ్మ, నాయకులు మల్లెల నారాయణస్వామి, రాఘవ, తిరుమలేశు, జబీ ఉల్లా పాల్గొన్నారు.



